## కాలమ్ దాటని కథ

సావిత్రమ్మ పుత్రిక సీత.

"అమ్మా! ప్రక్కింట్లో పురాణం చెప్తున్నారట పంతులుగారు. వెళ్ళనా?" అని అడిగింది తల్లిని.

ఆమె దవడని పేల్చింది తల్లి.

** ** **

సీతమ్మ కుమార్తె సుబ్బలక్ష్మి

"అమ్మా తోలుబొమ్మలాట వేస్తున్నారే ప్రక్క వీథిలో వెళ్తున్నా" అని కదలబోయింది. సుబ్బులు.

నోర్మూయ్యమని కసురుకుంది సీతమ్మ.

** ** **

"అమ్మా! ప్రక్క ఊర్లో నాటకం వేస్తున్నారే. వెళ్ళొస్తా" అంది సుబ్బలక్ష్మి కూతురు లావణ్య.

'సర్లే' అని విసుక్కుంది కూతురుపై తల్లి.

** ** **

"ఎక్కడి కెళ్ళావే" గుమ్మంలో నిలదీసింది లావణ్యమ్మ కూతురిని.

"సినిమాకెళ్ళాను" అంది తన గదిలోకి పోతూ చేతన.

** ** **

## స...రి...గ...మ...

చేతనమ్మ తన కూతురు కన్పించకపోతే వెతుక్కుంది. క్లబ్బుకెళ్ళానని చెప్పింది రాత్రి పదకొండు గంటలకొచ్చిన ఆమె కూతురు.

** ** **

చేతనమ్మ మనుమరాలు 'మిస్ హాయ్'ని ఎక్కడికెళ్ళావే అని అడగబోయి నోరు మూసుకుంది మిస్ హాయ్ దగ్గర వస్తున్న మందు వాసనకి ముక్కు మూసుకుంటూ.

** ** **

"ఏనాటికైనా భారతీయ సంస్కృతి ప్రపంచమంతటా వ్యాపిస్తుంది" అని ఎవరో అనగా విని నవ్వుకుంది ఒక స్త్రీ.

— డి.వి.వి. సత్యనారాయణ



# విజ్ఞాన వాహిని

## సైకిలును ఎందుకు ఉపయోగిస్తున్నాం

ఒక రాతిని పెళ్ళగించడానికి పలుగును ఉపయోగిస్తున్నాం. కోయడానికి కత్తిని, మేకులు తీయడానికి మేకులు తీసే సుత్తిని ఉపయోగిస్తున్నాం. అలాగే వేడి వస్తువులను పొయ్యిమీద నుంచి దింపడానికి పట్టకారును ఉపయోగిస్తున్నాం. ఇవి అన్నీ సాధారణ వస్తువులు. మన నిత్య జీవితంలో ఉపయోగిస్తున్నాం.

పొలం పనులకు నాగలి, ఎడ్లబండి ఎలాగ ఉపయోగపడుతున్నాయో అలాగే సామాన్య ప్రయాణానికి ఉప





యోగపడేది సైకిలు.

సైకిలులో ప్రధానంగా రెండు పెద్ద చక్రాలు ఒక ఇనుప చట్రానికి అమర్చబడి వుంటాయి. ఇందులో వెనుకచక్రం నడుపుతూ వుంటే ముందు చక్రం మనం వెళ్ళవలసిన దిక్కుకు స్టీర్ చేస్తూ వుంటుంది.

సైకిలు మెకానిజంలో రెండు పళ్ళ చక్రాలు, వాటికి కలుపుతూ ఉన్న చైన్ ముఖ్యమైనది. పళ్ళ చక్రాలలో పెద్దదానిని క్రాంక్ వీల్ అంటారు. చిన్నదాన్ని ఫ్రీవీల్ అంటారు. ఈ ఫ్రీవీల్ వెనుక చక్రానికి అమర్చబడి వుంటుంది.

సైకిలు ఎలా ముందుకు సాగుతుందో చూద్దాం:

మీ కుడికాలు ఉపయోగించి, రెండు అడుగులు ముందుకు వేయండి. మీరు ఎంత దూరం ముందుకు వెళ్ళారో చూడండి. సైకిలు ఉపయోగించి రెండు రౌండ్లు త్రొక్కి చూడండి. (కుడి కాలు పైనుండి క్రిందకి మరల పైకి వచ్చేటట్లు) సైకిలు ఎంత ముందుకు సాగిపోతుందో. ఇలా సైకిలు త్రొక్కుతూ వుంటే, అంగలు వేసుకుంటూ నడిచే దూరం కంటే ఎన్నో రెట్లు ముందుకు సాగిపోతూ వుంటాం. నడిచి వెళ్ళే శ్రమకే ఎక్కువ దూరం వెళ్ళగలుగుతున్నాం. సైకిలు ఉపయోగించడంవల్ల శ్రమ, శక్తి కలిసి వస్తాయి.

అందుచేత సైకిలు అతి సామాన్య ప్రయాణ సాధనం.

— జి. నియంత